ద్రవ్యాలు మెత్తుకుంటేనే సరా? మేనికీ ఓ పరిమళం వుండాలి! అదిగో ఆ కమ్మని నెమ్మని వాసనలు ఆయన సొంతం! అనుకుంది మళ్ళీ.

తూర్పుగోడ వేపు రాబోయి ఏదో గుర్తొచ్చినట్టుగా చప్పున పడమటి వేపు నడిచారాయన.

'సత్యా!

బలవంతాన నిగ్రహించుకుంది. ఆ పిలుపుకీ పదారువేల కన్నెలు పరిగెత్తుకుని వచ్చే ఆ తీయని పిలుపుకి పలక్కుండా నిగ్రహించుకోవడం ఒక్క శ్రీసత్యభామాదేవికే సాధ్యం! అదెంత కష్టమో ఆమెకి మాత్రమే తెలుసు.

'కోపమా!'

అమ్మగారి పెదాలు మరీ బిగుసుకున్నాయి.

ఆమె కొప్పుపై చేయి వేశాడు.

'హు అన్నీ టక్కులా తెలుసు! ఆ మన్మథుడికి కన్నతండ్రి కదూ! అనుకుంటూ మెల్లిగా ఆ చేయి తొలగించబోయింది కొప్పు వదిలి చేయిపట్టుకుని ఆ చేతిని సవరిస్తూ ఇటు వచ్చాడు.

ముఖాముఖీ.–'

ఆ అందమైన కళ్లూ! ఆ తీయనైన పెదాలు – ముద్దొచ్చే మోమూ చూస్తూ బింకాన వుండడం సాధ్యమా? అందుకే కనులు మూసుకుందామె

మూత ముద్రలు పడిన కనులపై ధ్వని ముద్రలు ఆ స్పర్శకి తరతరలాడి పోయింది.

'భామాదేవి! ఎందుకీ అలక! నీ అలక నాకంట్లో కలక కదా! నాపై కినుకా ఏం చేశానో చెప్పరాదా! నోరు విప్పరాదా! తప్పుంటే చప్పున జడతో కొట్టరాదా! ఏందుకీ మౌనం భరించలేను సుమా!

'నేర్చారు లెండి!'

ఇదంతా నీవు నేర్పిన విద్యయే నీరజాక్షీ!

మాటలతో మిమ్మల్నెపుడు గెలిచాను'

'పోనీ చేతలతో గెలవరాదూ!'

'గెలుద్దామనే అనుకుంటా! కానీ మీరో డిపోతే జాలిమాళ్లేనని నేనే ఓడిపోతా!

'ఇదో ఎత్తా'

'ఎత్తులు తాయెత్తులు అన్నీ మీకే చెల్లు'

'అదిగో – ఆకాసంలో చందమామ దగ్గరికి నల్లని మబ్బు వచ్చినట్టు నీ ముఖచంద్రుడి మీదికి కోపరాహువు వస్తోంది

